క్లుప్తంగా

అందుబాటులో యూరియా



పాన్‌గల్: మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో రైతులకు యూరియాను అందుబాటులో ఉంచినట్లు సింగిల్ విండో సీఈఓ భాస్కర్‌గౌడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూరియా బస్తాకు రూ.270 అని పేర్కొన్నారు. కావల్సిన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం తీసుకొచ్చి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

బీజేపీ పార్లమెంట్ కో కన్వీనర్‌గా భీంరెడ్డి

ఆత్మకూర్: మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ కో కన్వీనర్‌గా బురుజు భీంరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు వెలువడడంతో ఆత్మకూర్‌లో ఆయనకు శాలువా, పూలమాలతో సత్కరించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్‌కుమార్, జిల్లా నాయకులు శివశంకర్, ఆనంద్, వెంకట్రాములు, శ్యామ్, సుధాకర్ ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



వీపనగండ్ల: మండలంలోని తూంకుంటకు చెందిన మహేష్ అనారోగ్యానికి గురికావడంతో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సీఎం సహాయ నిధి నుంచి రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

గర్భిణులకు సీమంతం



ఆత్మకూర్: గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి, సీడీపీఓ భారతిరెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం సీమంత కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణులకు, బాలింతలకు, కిశోర బాలికలకు పౌష్టికాహారంతోనే ఆరోగ్యం వస్తుందన్నారు. ఆత్మకూర్ 10వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలోసీమంతం, తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు చీరలు, సారెలు పెట్టి సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తబస్సు మోసీన్, మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

హిందూవాహిని గ్రామ కమిటీ ఏర్పాటు

పెబ్బేరు రూరల్: మండలంలోని పెంచికలపాడులో హిందూ వాహిని పాలమూరు విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ ఆధ్వర్యంలో బుధవారం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ కన్వీనర్‌గా కల్యాణ్, కో కన్వీనర్లుగా అంజి, శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనాథ్‌లను ఎంపిక చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలో మనదేశ అభివృద్ధి, సంస్కృతి, సంప్రదాయాలను చూసి ఎన్నో దేశాలు నేర్చుకుంటున్నాయని అన్నారు. కార్యక్రమంలో కార్తీక్, శివ, యోగేష్, అరవింద్, సాంబ, కార్తీక్ పాల్గొన్నారు.

రజక సంఘం భవనానికి రూ.10 లక్షలు మంజూరు

ఖిల్లాఘనపురం: మండలంలోని ఉప్పరిపల్లి గ్రామ రజక సంఘం నూతన భవన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం నుంచి రూ.10 లక్షలు మంజూరు చేసిందని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కులమత భేదాలు లేకుండా పాలన సాగించడం సీఎం కేసీఆర్‌కే సాధ్యమన్నారు. అడిగిన వెంటనే రజక సంఘం భవనానికి నిధులు మంజూరు చేయించిన వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డికి రజక సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా గంధోత్సవం



ఖిల్లాఘనపురం: మండలంలోని తిర్మలాయపల్లి శివారులో మహబూబ్‌నగర్ రోడ్డుకు సమీపంలోని బద్రొద్దీన్ షావలి దర్గా గంధోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి యువకులు, వివిధ గ్రామాల పెద్దలు సహకరించినట్లు ముతవలి పేర్కొన్నారు. గురువారం ఉర్సు ఉంటుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వస్తారని అన్నారు.

చంద్రయాన్ విజయోత్సవాలు

ఆత్మకూర్: చంద్రుడిపై భారతీయ జెండా రెపరెపలాడింది. చంద్రయాన్–3 విజయవంతంగా చంద్రుడిపై కాలు మోపింది. ప్రపంచంలోనే భారత్ ఆదర్శంగా నిలిచింది. ఊరూరా సంబరాలతో నేల మురిసింది. 'జయహో భారత్, జయహో ఇస్రో' అంటూ నినాదాలతో బుధవారం రాత్రి ఆత్మకూర్‌లో, కత్తెపల్లి, మూలమల్ల, పిన్నంచర్ల, ఆరేపల్లి గ్రామాల్లో జాతీయ జెండాలు చేతబట్టి పటాకులు కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమాల్లో సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్‌కుమార్, నాయకులు నాగేందర్‌రెడ్డి, విజయ్, వెంకట్రాములు, సూరి, చందు, యశ్వంత్, రాము, బాలకృష్ణ, యువకులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: చంద్రయాన్–3 విజయవంతంగా ల్యాండ్ కావడంతో మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలో పటాకులు పేల్చి స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు అనుజ్ఞారెడ్డి, మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబుగౌడు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రవినాయక్, గోపాల్‌రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

కొత్తకోట: ఇస్రో శాస్త్రవేత్తలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్–3 విజయవంతం కావాలని కొత్తకోటకు చెందిన ఆరోగ్య వాకింగ్ క్లబ్ సభ్యులు బుధవారం జాతీయ జెండాలతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని కానాయపల్లి శివారులోని జయశంకర్ కాలనీలో జై భారత్, జై చంద్రయాన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య వాకింగ్ క్లబ్ వ్యవస్థాపకులు శేఖర్ గౌడ్, సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, మేఘారెడ్డి, రాములు, విజయ్, రవీందర్‌రెడ్డి, రామకృష్ణ, బాలకృష్ణారెడ్డి, నాగేష్, శ్రీనివాస్‌రెడ్డి, మన్నెం, ఎల్లస్వామి, గోపి, చిన్న, రవి, శ్రీనువాసులు పాల్గొన్నారు.



కానాయపల్లిలో జాతీయ జెండాలతో ఆరోగ్య వాకింగ్ క్లబ్ సభ్యులు

అమరచింత: చంద్రయాన్–3 విజయం దేశానికే గర్వకారణమని, ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తోందని ఏబీవీపీ జిల్లా నాయకుడు వినోద్ అన్నారు. చంద్రయాన్ విజయవంతంపై పట్టణంలో సంతోష్ నగర్‌లో మహిళలు సంబరాలు చేశారు. పటాకులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రపంచం గర్వించే స్థాయికి ఇస్రో ఎదగడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అఖిల్, రాజేష్, మాజీ ఉప సర్పంచ్ మమత సత్యనారాయణ, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

లైవ్‌లో వీక్షణ..

గోపాల్‌పేట: మండలంలోని బుద్దారం గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఆరోగ్యం చంద్రయాన్–3 మూన్‌పై ల్యాండ్ కావడాన్ని లైవ్‌లో చూపించారు. తొమ్మిది, పదో తరగతి, ఇంటర్ మొత్తం 320 మంది విద్యార్థులకు బుధవారం సాయంత్రం 5గంటల నుంచి ఆరున్నర వరకు లైవ్ టీవీలో చూపించినట్లు తెలిపారు. హాల్లో ఎక్కువ స్థలం లేకపోవడం వల్ల వీరికి మాత్రమే చూపించామని, మిగతా విద్యార్థులకు గురువారం చూపిస్తామని ఆమె వివరించారు. ల్యాండింగ్ సక్సెస్ అయిన తర్వాత విద్యార్థుల ఆనందంలో మునిగిపోయారు.

పెబ్బేరు రూరల్: చంద్రయాన్–3 చంద్ర మండలంపై ల్యాండింగ్ విజయవతం కావడంతో పట్టణంలో బీజేపీ నాయకులు, యువకులు సంబరాలు చేశారు. ఈ సందర్భంగా భారత ఇస్రో సైంటిస్టులకు జాతీయ జెండాతో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గొని వేమారెడ్డి, కంచె ఆంజనేయులు, సంబు ప్రకాష్‌శెట్టి, సహదేవుడు, వేణు, నారాయణ పాల్గొన్నారు.



కత్తేపల్లిలో..



అమరచింతలో..

మంత్రి నిరంజన్‌రెడ్డికి సన్మానం

మదనాపురం: బీఆర్‌ఎస్ మండల నాయకులు బుధవారం మంత్రి నిరంజన్‌రెడ్డిని సన్మానించారు. వనపర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పేరును సీఎం కేసీఆర్ ప్రకటించడంతో పూలబొకే అందించి శాలువా కప్పి అభినందిచారు. కార్యక్రమంలో రైతు బంధు జిల్లా సభ్యులు రవీందర్‌రెడ్డి, మండలాధ్యక్షులు హనుమాన్‌రావు, విండో వైస్ చైర్మన్ చీర్ల శ్రీనువాసులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, సీనియర్ నాయకులు టీసీ నాగన్న యాదవ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ వెంకటయ్య ఉన్నారు.



మంత్రి నిరంజన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ముదిరాజులు ఐక్యతను చాటాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఫిషర్‌మెన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య

పెబ్బేరు రూరల్: తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజుల ఐక్యతను చాటి, రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఫిషర్‌మెన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య పిలుపునిచ్చారు. బుధవారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక న్యాయం కోసం పోరాటం చేసి తెలంగాణను సాధించుకున్నామని, తెలంగాణ వచ్చిన తర్వాత ముదిరాజులకు న్యాయం జరగడం లేదని వాపోయారు. తెలంగాణలో 115 శాసనసభ స్థానాల్లో సీఎం కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించారు. రాష్ట్ర జనాభాలో 20 శాతం ఉన్న ముదిరాజు సోదరులకు శాసనసభ స్థానం కేటాయించ పోవడం విడ్డూరమన్నారు. ముదిరాజుల ఓటు బ్యాంక్ ఉపయోగించుకోవడం తప్పా, మన మీద కేసీఆర్‌కు ప్రేమ లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ముదిరాజులు సపోర్టు చేసి తమ సత్తా చూపించాలన్నారు. ఈటల రాజేందర్ మీద ఉన్న కోపంతో రాష్ట్రంలో ఉన్న ముదిరాజులందరిని అవమాన పరిచారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి, ముదిరాజు నాయకులు నరేందర్, రాగివేణు, వెంకటేష్, యాదయ్య, జానంపేట నాగరాజు, పిట్టల శ్రీను, అబ్దుల్లా, ముదిరాజు నాయకులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు జీతాలు పెంచాలి

పెబ్బేరు రూరల్: ఆశా వర్కర్ల పారితోషికాలను రూ.18 వేలకు పెంచాలని సీఐటీయూ నాయకులు పుట్ట ఆంజనేయులు, మండ్ల రాజు, ఆశావర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పిలుపు మేరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బొబ్బిలి నిక్సన్, గోపాలకృష్ణ, రాము, ఎన్ రాములు, ఆశావర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునిత, ఇంద్ర, శ్యామల, బాలమణి, సుజాత, భాగ్య, మంజుల, అనసూయ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పుట్ట ఆంజనేయులు

కూలి రేట్లు పెంచాలి

పెబ్బేరు రూరల్: వ్యవసాయ కూలీలకు 1948 చట్టాన్ని సవరించి పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు కోరారు. ఆయన వనపర్తి జిల్లా కేంద్రంలోని లేబరు ఆఫీసర్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. వ్యవసాయ కూలి రేట్లు పెంచిన జీవోను కరపత్రాలు వేసి ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో కేశవులు, కుర్మయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళకు సన్మానం

పెబ్బేరు రూరల్: సీఐఎస్ఎఫ్‌లో జీడి కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించిన శ్రీ రంగాపురం మండల కేంద్రానికి చెందిన ఏదుట్ల యాదమ్మను బుధవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాములు, ఎంపీటీసీ ఎల్లస్వామి, నాయకులు పాల్గొన్నారు.

ఇరువర్గాల దాడి..

గోపాల్‌పేట: రేవల్లి మండలంలోని గౌరిదేవిపల్లిలో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో బుధవారం ఇరువురి ఫిర్యాదు మేరకు కేసు నమోదైనట్లు రేవల్లి ఎస్ఐ శివకుమార్ తెలిపారు. మండలంలోని గౌరిదేవిపల్లికి చెందిన హన్మంతు కూతురు గత నెలలో ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయంలో అదే గ్రామానికి చెందిన అబ్బాయి శ్రీశైలాన్ని అరెస్టు చేసి జైల్లో పెట్టారు. గౌరిదేవిపల్లిలో తండ్రి కూతురు శ్మశానం దగ్గరకు వెళ్లి వస్తుండగా శ్రీశైలం తండ్రి మల్లయ్య హన్మంతుకు ఎదురయ్యాడు. దీంతో ఇరువురు తిట్టుకుంటూ గొడవ పడి కొట్టుకున్నారు. ఇరువురు కేసులు పెట్టడంతో రెండు వర్గాల వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నలుగురిపై కేసు నమోదు

పెబ్బేరు రూరల్: వనపర్తి మండలం చిట్యాలలో కిరాణం దుకాణాల్లో అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్న వారిపై బుధవారం పోలీసులు దా డులు చేసి నలుగురిపై కేసు నమోదు చేసిన ఘటన చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ నాగన్న వివరాల ప్ర కారం.. చిట్యాలకు చెందిన నరసింహ, నాగరా జు, వెంకటయ్య, హనుమంతు దుకాణాల్లో మద్యం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎస్‌టీయూ సభ్యత్వ నమోదు

అమరచింత: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం కోసం రాజీలేని పోరాటం చేస్తున్నామని టీ ఎస్ ఎస్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరి ప్రసాద్, శ్రీనివాస్‌లు అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను బుధవారం సందర్శించి ఉపా ధ్యాయులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రా రంభించారు. కార్యక్రమంలో అమరచింత, ఆత్మకూర్ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు వి జయలక్ష్మి, వెంకటయ్య, బాలస్వామి, సుశీల పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న సర్పంచ్ అశోక్‌రెడ్డి

పాన్‌గల్: మండలంలోని వెంగళాయిపల్లికి చెందిన నరేష్‌కు మంజూరైన రూ.30వేల సీఎం సహాయ నిధి చెక్కును బుధవారం సర్పంచ్ అశోక్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి, మండల ప్రజాప్రతినిధులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్ష్మీరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ఆత్మకూర్: అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆర్థిక సాయం అందించారు. ఆత్మకూర్‌కు చెందిన జర్నలిస్టు తాత శ్రీనివాసులు, అమరచింతకు చెందిన సయ్యద్ హసేన్‌లు అనారోగ్యంతో కొంతకాలం క్రితం మృతి చెందారు. బుధవారం హైదరాబాద్‌లో బాధిత జర్నలిస్టుల కుటుంబసభ్యులకు రూ.1లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్143 నాయకులు రాము, తిర్మలేష్, జర్నలిస్టుల కుటుంబ సభ్యులు ఉన్నారు.



జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థికసాయం అందిస్తున్న మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

దంతనూరులో తొట్టి పండుగ

మదనాపురం: మండలంలోని దంతనూరులో బుధవారం రాత్రి తొట్టి పండుగ గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పోచమ్మ బోనాల పండుగను పురస్కరించుకొని మరుసటి రోజు ఈ పండుగను నిర్వహించడం ఆనవాయితిగా వస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కడ లేనివిధంగా ఈ పండుగను ఇక్కడ నిర్వహిస్తారు. తీరొక్క రంగులతో తయారు చేసిన తొట్టిలో అమ్మవారి విగ్రహాలు పెట్టి భాజాభజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పోచమ్మ ఆలయం ముందు తొట్టిని ప్రతిష్ఠించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణి మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు యాదమ్మ, ప్రవీణ్ రెడ్డి, జమ్ములు, నరసింహ, మన్యంకొండ, కురుమూర్తి, రవి, అరవింద్, గణేష్, శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.



దంతనూరులో తొట్టి పండుగ

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



ఆత్మకూర్ నుంచి సీఎం కేసీఆర్‌కు ఉత్తరాలు పంపిస్తున్న సీఆర్పీలు

ఆత్మకూర్: విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావ్, ఉన్నత విద్యాశాఖ అధికారులకు ఉద్యోగులు ఉత్తరాలు పంపించారు. బుధవారం ఆత్మకూర్‌లోని ఎంఈఓ కార్యాలయంలో సీఆర్పీలు సమావేశమై సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో అమరచింత, ఆత్మకూర్ సీఆర్పీలు సౌమ్యరాణి, స్వామి, తదితరులు ఉన్నారు.

దళితులను ఇంకెన్నాళ్లు మోసం చేస్తారు

గోపాల్‌పేట: తొమ్మిదేళ్లుగా దళితుల బతుకుల్లో ఎలాంటి మార్పులేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 26న చేవెళ్లలో నిర్వహిస్తున్న సభకు మల్లిఖార్జున ఖర్గే హాజరై దళిత డిక్లరేషన్ ప్రకటిస్తారని తెలిపారు. కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రిని చేయలేదని, అసెంబ్లీ సీట్లలో ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని ఎన్నో మాటలు చెప్పి మోసం చేశాడన్నారు. ప్రస్తుతం దళితబంధు ఇస్తానని దళితులను మళ్లీ మోసం చేస్తున్నాడని తెలిపారు. కార్యక్రమంలో సత్యశిలారెడ్డి, శివన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వతాలు, అచ్యుత రాములు, జైపాల్‌రెడ్డి, నరహరి, నాగశేషి, శేషయ్య పాల్గొన్నారు.



ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

దివ్యాంగులకు సర్కార్ భరోసా



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

అమరచింత: దివ్యాంగులకు పింఛన్ వెయ్యి రూపాయలు పెంచి సర్కార్ భరోసా ఇచ్చిందని మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ అన్నారు. దివ్యాంగులకు నెలకు రూ.4,016 అందుకోనున్నట్లు తెలిపారు. దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కల నరసింహులుగౌడ్, బాలరాజ్, నాగభూషణంగౌడ్, పలువురు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యం

ఖిల్లాఘనపురం: అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ కృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనుజ్ఞారెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని తిర్మలాయపల్లి రోడ్డుమీది తండాలో 100 మంది బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారిని బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రవినాయక్, మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబు గౌడు, ఓబీసీ కార్యదర్శి ఆశన్న, మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ముదిరాజ్, గిరిజన మోర్చా నాయకులు అంజినాయక్, గోపాల్‌రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు ఈదమ్మ, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



రోడ్డుమీదితండాలో బీజేపీలో చేరిన వారితో జిల్లా నాయకులు

ఒంటికాలుపై నిల్చొని నిరసన

పెబ్బేరు రూరల్: పరీక్షలు వద్దు క్రమబద్ధీకరణ ముద్దని రెండో ఏఎన్ఎంల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణవేణి, లక్ష్మమ్మ తెలిపారు. బుధవారం వనపర్తిలో ఒంటి కాలుపై నిలబడి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు సందర్శించి వారికి మద్దతు తెలిపారు. 16 సంవత్సరాలు సేవలందిస్తున్న వారిని పరీక్షలు లేకుండా క్రమబద్ధీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎంల సంఘం నాయకులు సుమిత్ర, పార్వతి, రాధ, శ్రీదేవి, శారద, లావణ్య, లలిత పాల్గొన్నారు.



వనపర్తిలో ఒంటికాళ్లపై నిల్చొని నినాదాలు చేస్తున్న రెండో ఏఎన్ఎంలు

పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలి

చిన్నంబావి: కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన వారికి రానున్న ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలని మండల నాయకులు ఖాదర్‌యాదవ్, నరేందర్‌గౌడ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రెండేళ్లుగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఆహర్నిషలు కృషి చేసిన సీఆర్ జగదీశ్వర్‌రావుకు పార్టీ అధిష్ఠానం గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థిగా సీఆర్ జగదీశ్వర్‌రావు పోటీలో ఉంటారని, దీంట్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, రాంసింగ్, విష్ణు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

గోపాల్‌పేట: మండల కేంద్రంలో బుధవారం బోనాల పండుగ వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోళ్లు, మేకలు, పాటేళ్ల తో బోనాల ఊరేగింపుగా వెళ్లి పోచమ్మకు సమర్పించారు. మహిళలు, యువతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధికి అవకాశం ఇవ్వండి

పాన్‌గల్: కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బహుజనులకు ఒక్కసారి అవకాశం ఇచ్చి రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా.పగిడాల శ్రీనివాసులు కోరారు. బుధవారం మండల కేంద్రంలో టీడీపీ ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు సుధామిని, స్వరూప, సాయిదీరజ్, గోపాలకృష్ణ నాయుడు, రామస్వామి, చంద్రయ్య, సుధాకర్, సత్యానారాయణ, జగదీష్, స్వామి, కృష్ణ, మల్లేష్, రాకేష్ పాల్గొన్నారు.



ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం

పెబ్బేరు రూరల్: వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర) పాఠశాలలో బుధవారం మండల స్థాయి క్రీడా పోటీలను మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ఎంఈఓ శ్రీనివాస్‌గౌడు, డీవైఎస్ఓ సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గ్రామీణ స్థాయి క్రీడలను బలోపేతం చేయడానికి అనేక చర్యలు తీసుకున్నారన్నారు. వనపర్తిలో క్రీడలను ప్రోత్సహించడానికి మంత్రి నిరంజన్‌రెడ్డి కృషి ఎనలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో ఎచ్ఎం గాయత్రి, చంద్రశేఖర్, గణేష్, పీడీ శ్రీనివాస్‌రెడ్డి, పీఈటీలు ఫారుక్, ఈశ్వరమ్మ, శేఖర్, పద్మ, స్వామి, వెంకట్, శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

ఆర్థిక సాయం

పెబ్బేరు రూరల్: మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన వడ్డె రాణి అంత్యక్రియలకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సాయం అందించారు. ఈ విషయం వనపర్తి నియోజకవర్గం నాయకులు మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి గ్రామ కాంగ్రెస్ నాయకులతో రూ.5వేల ఆర్థిక సాయం పంపించారు. కార్యక్రమంలో నాయకులు రాములు, శ్యామ్‌సుందర్‌గౌడ్, భానుచందర్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.